క్లుప్తంగా

గరుడుబిల్లిలో దంత వైద్యశిబిరం

బొండపల్లి: మండలంలోని గరుడుబిల్లి గ్రామంలో సర్పంచ్ బొద్దల కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. అనిల్‌నీరుకొండ ఆస్పత్రికి చెందిన డెంటిస్టులు కె.శ్రీనివాసరావు,పి.సాయికృష్ణ శిబిరంలో 150మందికి దంత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. మెరుగైన చికిత్స అవసరమైన వారిని గుర్తించారు. వీరికి అనిల్‌నీరుకొండ ఆస్పత్రిలో ఉచితంగా వైద్యం అందించనున్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు, ఆస్పత్రి పీఆర్‌ఓ ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్ల పంపిణీ



విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందజేస్తున్న సర్పంచ్ ఆదినారాయణ,తదితరులు

బొండపల్లి: మండలంలోని కనిమెరక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన స్టూడెంట్ కిట్లను సర్పంచ్ సిరిపురం ఆదినారాయణ, స్థానిక నాయకులు పడాల అప్పలనాయుడు గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నువ్వు, పచ్చిరొట్టసాగు పరిశీలన



రాయుడుపేటలో నువ్వు పంటను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ అధికారులు

వేపాడ: మండలంలోని వీలుపర్తి క్లస్టర్‌లో రాయుడుపేటలో రైతులు సాగుచేస్తున్న నువ్వు, పచ్చిరొట్ట ఎరువులసాగును ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఎం.ఆనందరావు గురువారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువుల సాగుతో భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులంతా పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వరప్రసాద్, వసంత, సన్యాసమ్మ, ఈశ్వర్, రాము, దేముడు, లక్ష్మణమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీ విజయ, ఏఓ స్వాతికుమారి

లక్కవరపుకోట: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో కొత్తవలస సబ్‌డివిజన్ వ్యవసాయశాఖ ఏడీ ఎల్.విజయ గురువారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాల నిల్వలను, వాటి గడువు తేదీని పరిశీలించారు.విత్తనాల ప్యాకెట్లను తూకం వేయించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినా, నాసిరకం విత్తనాలు అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రికార్డులు పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఆమె వెంట ఏఓ స్వాతికుమారి ఉన్నారు.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం



దత్తి గ్రామంలో మామిడి మొక్కలు నాటేందుకు తీసిన గోతులను పరిశీలిస్తున్న పీడీ ఉమాపరమేశ్వరి

కొత్తవలస: పండ్ల తోటల పెంపకానికి ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగించుకోవాలని డ్వామా పీడీ జి.ఉమపరమేశ్వరి సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన వన పంటల సాగుకు దత్తి గ్రామంలో ఎంపిక చేసిన రైతుల భూముల్లో మామిడి మొక్కలు నాటేందుకు తీసిన గోతులను గురువారం ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకానికి అవసరమైన మొక్కలు, ఎరువులను రైతులకు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. పండ్లతోటల్లో అంతర పంటల సాగు చేసుకుంటే.. అందుకు అవసరమైన దుక్కులు, విత్తనాలకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. అనంతరం కంటకాపల్లి సమీపంలో వన మిత్ర కేంద్రంలో నర్సరీని పరిశీలించారు. ఆమె వెంట ఉపాధి హామీ ఏపీఓ వై.జనార్దనరావు, తదితరులు ఉన్నారు.

మన్యం విప్లవ జ్యోతి అల్లూరి



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి



చీపురుపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకల్లో జెడ్పీటీసీ శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకులు



బొండపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ చలం నాయుడు, ఉద్యోగులు

స్వాతంత్య్ర సమరయోధుడు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యా యులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తవలసలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ విప్లవం మానవ ఆకృతి దాల్చితే, వీరత్వం నిలువెత్తు మనిషిగా ఎదురు నిలిస్తే..అదే అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. కొత్తవలసలో పలువురు పేద మహిళలకు క్షత్రియ సేవా సంఘం సభ్యులు చీరలు పంపిణీ చేశారు.

- సాక్షి నెట్ వర్క్



లక్కవరపుకోట: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు



గజపతినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ,అధ్యాపకులు



వేపాడ:మండల పరిషత్ కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ నిశ్చల, తదితరులు



గజపతినగరం రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ తవుడు, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్



జామి: ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకల్లో ఏఓ నర్సింహులు,సిబ్బంది



దత్తిరాజేరు: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ సుదర్శన్, సిబ్బంది



గుర్ల: గుర్ల ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ మధుసూదనరావు, తదితరులు



గజపతినగరం: గజపతినగరం సచివాలయంలో అల్లూరి చిత్ర పటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ కొండమ్మ,తదితరులు



శృంగవరపుకోట: తిమిడి సచివాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సచివాలయ ఉద్యోగులు



గజపతినగరం రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ రమేష్, ఉద్యోగులు



కొత్తవలస: ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రమణయ్య, ఉద్యోగులు

దోమల నివారణతో వ్యాధులకు చెక్



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

గంట్యాడ: దోమల నివారణతో చాలా రకం వ్యాధులకు చెక్ పెట్టవచ్చని పెదమజ్జిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి పల్లవి అన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవాల్లో భాగంగా బోనంగి గ్రామంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టడంతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలని, దోమతెరలను వాడాలని సూచించారు. గ్రామాల్లో జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి డెంగ్యూ, మలేరియా నిర్ధారణ పరీక్షలు చేయాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఎంపీహెచ్ఈఓ రాజ్, హెల్త్ సూపర్ వైజర్ తిరుపతి, ఆరోగ్య సహాయకులు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సినేషన్ పరిశీలన



జామి: అలమండలో వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న స్టేట్ నోడల్ అధికారి అరుణకుమారి

జామి: క్షయ(టీబీ) వ్యాధి నివారణ కోసం, వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు వయోజనులకు బీసీజీ (బాసిల్లస్ ఆఫ్ కాల్మెట్, గురిన్)వ్యాక్సిన్ వేయించాలని స్టేట్ నోడల్ అధికారి బి.అరుణకుమారి తెలిపారు. మండలంలోని అలమండ సచివాలయం-1లో గురువారం చేపట్టిన బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.అర్హులందరికీ వ్యాక్సిన్ వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారి పద్మావతి, సిబ్బంది నారాయణరావు,ముత్యాలమ్మ, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

18 ఏళ్లు దాటిన వారికి బీసీజీ వ్యాక్సిన్

లక్కవరపుకోట: క్షయవ్యాధి బారిన పడకుండా ఉండేందుకు పద్దెనిమిదేళ్లు దాటిన వారు బీసీజీ వ్యాక్సిన్ వేసుకోవాలని ఎల్.కోట పీహెచ్‌సీ వైద్యసిబ్బంది సూచించారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో గురువారం బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యసిబ్బంది మాట్లాడుతూ 18 ఏళ్లు దాటిన వారు,మదుమేహం, రక్తపోటు ఉన్న వారు, క్షయ రోగులు ఉన్న కుటుంబంలోని సభ్యులు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. గర్భిణీలు,బాలింతలు,హెచ్ఐవీ బాధితులు,అనారోగ్యంతో మంచం పట్టిన వారికి ఈ వ్యాక్సిన్ వేయడం లేదని చెప్పారు. సర్పంచ్ వల్లమాని సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సాయిగురునాయుడు పుట్టినరోజు

గజపతినగరం: మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనాయకుడు బొత్స సాయిగురునాయుడు పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించే వేడుకలకు గజపతినగరం నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

చివరి ఎకరానికీ సాగునీరు అందిస్తాం



గుర్ల: అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

గుర్ల: మండలంలో చివరి ఎకరానికి సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు హామీ ఇచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో అధికారులతో గురువారం ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా తోటపల్లి కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నియోజకవర్గంలోని తోటపల్లి కాలువలో పూడికతీతల కోసం రూ.20లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ నాయకులు కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు, వెన్నె సన్యాసినాయుడు, తిరుమలరాజు కిరణ్‌కుమార్, చనమల్లు మహేశ్వరరావు, ఎంపీడీఓ వెంకటరమణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వేతన సవరణ చేసి, బకాయిలు ఇప్పించండి

చీపురుపల్లి: గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ఈసీఎస్)లో పని చేస్తున్న ఉద్యోగులకు వేతన సవరణ చేసి, రావాల్సిన బకాయిలు ఇప్పించాలని ఆ సంస్థ ఉద్యోగులు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును కోరారు. ఆర్ఈసీఎస్ ఎంప్లాయిస్, వర్క్‌మన్ అసోసియేషన్ ప్రతినిధులు శిరుపూరు రాధాకృష్ణ, అంబల్ల సూర్యనారాయణ తదితరులు ఎమ్మెల్యేను గురువారం కలిసి వినతిప త్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2021లో ఆర్ఈసీఎస్‌ను ఏపీఈపీడీసీఎల్‌లో విలీనం చేసినట్లు చెప్పారు. ఏపీఈపీడీసీఎల్‌లో అమలవుతున్న వేతనాలు, ఇతర అలవెన్సులే తమకూ అమల్లో ఉన్నాయని వివరించారు. ఈనేపథ్యంలోనే 2023లో ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగులకు జరిగిన వేతన సవరణను ఆర్ఈసీఎస్ ఉద్యోగులకు కూడా అమలు చేయాలని తమ సంస్థ ఎండీ తీర్మానం చేసి సమర్పించినప్పటికీ ఇంతవరకు అమలు జరగలేదన్నారు. దీంతో తమకు డీఏలు, వేతన సవరణ, ఇతర సదుపాయాలు రాలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించి వేతన సవరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మెటల్ రోడ్డు నిర్మాణానికి పరిశీలన

వేపాడ: మండలంలోని ఆతవ నుంచి బానాది గ్రామానికి మెటల్ రోడ్డు నిర్మాణానికి జెడ్పీ పీఆర్ఏఈ మానస, ఇరిగేషన్ ఏఈ హేమకుమార్ పరిశీలించారు. సుమారు 2.5 కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మాణం, గెడ్డవద్ద కల్వర్ట్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఏఈలు తెలిపారు. సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టీచ్ టూల్‌తో బోధన మెరుగు



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న రాష్ట్ర పరిశీలకులు దండే పాల్

గజపతినగరం రూరల్: విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు టీచ్ టూల్ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందని టీచ్‌టూల్ శిక్షణ రాష్ట్ర పరిశీలకులు దండే పాల్ అన్నారు. మండలంలోని ఆదర్శపాఠశాలలో నాలుగురోజులుగా మండల ఉపాధ్యాయులకు టీచ్ టూల్‌పై నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భావవ్యక్తీకరణ, తరగతిగది సంస్కృతి, బోధన కృత్యాల సాధన, విద్యార్థుల్లో అభ్యసన ప్రక్రియ మెరుగుపరిచేందుకు ఈశిక్షణ ఇస్తున్నామని చెప్పారు.శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఎంఈఓలు విమలమ్మ, చక్రధర్, ఏఎంఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం



జామి: బంద్ నేపథ్యంలో జామిలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిపోతున్న విద్యార్థులు

చీపురుపల్లి: నీట్ యూజీ -2024 పరీక్షను రద్దు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిన భారత్‌బంద్ చీపురుపల్లి లో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు పట్టణంలోని పాఠశాలలు ముందుగానే గురువా రం సెలవు ప్రకటించాయి.దీంతో విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో మూతపడ్డాయి.స్థానిక మెయిన్‌రోడ్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వంశీ మాట్లాడు తూ నీట్‌పరీక్షల కుంభకోణంపై దేశ వ్యాప్తంగా బంద్ జరుగుతుంటే కేంద్ర విద్యాశాఖమంత్రి కనీసం స్పందించడం లేదన్నారు. ఇంతవరకు ఎన్నో అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని తక్షణ మే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించా లని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు రమణ, నాని, పవన్, ధనుంజయ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి

జామి: నీట్ యూజీ -2024 పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ ఎస్.కోట డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు వి.చరణ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండలంలో అన్ని పాఠశాలలను ఎస్ఎఫ్ఐ సభ్యులు మూసి వేయించారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు రవి, అనిల్,చరణ్, రాజు పాల్గొన్నారు.

వేపాడలో బంద్ జయప్రదం

వేపాడ: నీట్- 2024 స్కామ్‌పై విచారణ జరపాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ వేపాడ మండలంలో జయప్రదమైందని ఆ సంఘం మండల కార్యదర్శి కార్తీక్ తెలిపారు. మండలంలో పాఠశాలలను ఎస్ఎఫ్ఐ సభ్యులు గురువారం మూసివేయించారు. వేపాడ మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ ఎందుకు పిలుపు ఇవ్వాల్సి వచ్చిందన్నది ఆ సంఘం మండల కార్యదర్శి వివరించారు. నీట్ యూజీ -2024 పేపర్ లీక్ ఘటన వల్ల లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. నీట్ స్కామ్ బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద జీవితం ఆదర్శప్రాయం



చీపురుపల్లి: స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆశయ రమణ

కొత్తవలస: స్వామి వివేకానంద జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. వివేకానందుడి వర్ధంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ రమణయ్య, సీఐ చంద్రశేఖర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి

చీపురుపల్లి: యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాత అని ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు.వివేకానంద వర్ధంతి నేపథ్యంలో పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేటు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రెడ్డి రమణ తదితరులు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి, ప్రతిష్టలు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు వివేకానంద అని చెప్పారు. యువత వివేకానంద రచించిన పుస్తకాలు చదవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శృంగవరపుకోట: మండలంలోని పోతనాపల్లి సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్‌శాఖ విజయనగరం రూరల్ ఏఈ జి.సురేష్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మెయింటెనెన్స్ పనుల నిమిత్తం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు సీతంపేట, వినాయకపల్లి, దొగ్గపేట, తలారి, ఉసిరి సంతగైరమ్మపేట, వి.ఆర్.పేట, కొత్తూరు, బి.కె.ఆర్.పురం, వసి, తిమిడి, వేచలపూడి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కౌలు రైతులు సీసీఆర్సీలు పొందాలి



చీపురుపల్లి: రైతులకు దరఖాస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ శిరీష, సర్పంచ్ సుధారాణి



బొండపల్లి: ఒంపల్లి రైతు సేవా కేంద్రంలో మాట్లాడుతున్న జేడీఏ రామరావు

చీపురుపల్లి: కౌలు రైతులు వ్యవసాయశాఖ నుంచి తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్సీ) తీసుకోవాలని జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష సూచించారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌలు రైతులకు సీసీఆర్సీల (క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డు)కు సంబంధించిన దరఖాస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తులను పూర్తి చేసి, ఆధార్‌కార్డు జెరాక్స్ కాపీ జతచేసి వాటిని వ్యవసాయశాఖ అధికారులకు అందజేయాలని సూచించారు. సీసీఆర్సీలు ఉంటేనే పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తారని, ప్రభుత్వం నుంచి రాయితీలు, విత్తనాలు, పురుగు మందులు అందుతా యని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోతే పరిహారం అందుతుందని వివరించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళ గిరి సుధారాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఎంపీటీసీ గిరడ రాందాసు, ప్రభాత్, ఏఓ సీహెచ్.రఘునాథ్, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి లావణ్య, వీఆర్‌ఓ సలీమా పాల్గొన్నారు.

అర్హులందరికీ కార్డులు

బొండపల్లి: అర్హత ఉన్న కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జేడీఏ వి.టి.రామా రావు ఆదేశించారు. కౌలు రైతుల గుర్తింపునకు ఒంప ల్లి, కొండికిండాం, రాచకిండాం గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామ సభలకు ఆయన హాజరయ్యారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ కౌలుకు భూములు ఇచ్చే రైతులకు సీసీఆర్సీల (క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డు) వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈకార్డులు ఉన్న కౌలు రైతులు రాయితీపై విత్తనాలు,ఎరువులు, రైతు భరోసా ఆర్థిక సహాయం పొందవచ్చని వివరించారు. ఏఓ పి.వి.మల్లికార్జునరావు, ఏఈఓ సంతోష్‌కుమార్, ఒంపల్లి గ్రామ సర్పంచ్ లండా నారాయణమ్మ,కొండకిండాం గ్రామాల సర్పంచ్‌లు పెద్దమజ్జి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

శృంగవరపుకోట: కౌలుకు భూములు సాగు చేసే రైతులు సీసీఆర్సీలు (క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డు) కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ కె.రవీంద్ర సూచించారు. వినా యకపల్లి, ధర్మవరం, గోపాలపల్లి, వెంకటరమణపేట గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించి కౌలు రైతులకు అవగాహన కల్పించారు. కౌలు కార్డుల కోసం భూయజమాని ఆధార్ కార్డు, వన్‌బీ, కౌలుకు సాగుచేసే రైతు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల వీఆర్‌ఓలు, వీపీఏలు పాల్గొన్నారు.